క్లుప్తంగా

ప్రజాసంఘాల నివాళి



నివాళి అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

హుజూరాబాద్‌రూరల్: ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్, ప్రజాఉద్యమకారుడు, రచయిత సాయిబాబా మృతికి సంతాపంగా ఆదివారం ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు భీమోజు సదానందం, పలకల ఈశ్వర్‌రెడ్డి, పొడిశెట్టి వెంకటరాజం, వేల్పుల రత్నం, మార్త రవీందర్, ఓదెలు, పులి జగన్నాథం, పెట్టెం కుమారస్వామి, కొల్లూరి భిక్షపతి, గొల్లూరి ప్రవీణ్, వేల్పుల ప్రభాకర్, రాంసారయ్య, మిడిదొడ్డి శ్రీనివాస్, తునికి సమ్మయ్య, నమిండ్ల రవీందర్, మోరె సతీశ్, మాడుగుల ఓదెలు పాల్గొన్నారు.

రేపటి నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

హుజూరాబాద్‌రూరల్: మండల వ్యాప్తంగా ఈ నెల 15 నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నామని సింగాపూర్ గ్రామ పశువైద్యాధికారి పి.రవీందర్‌రెడ్డి, చెల్పూర్ పశువైద్యాధికారి రాజేశ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. 15, 16న సింగాపూర్, చెల్పూర్, 17, 18న తుమ్మనపల్లి, చెల్పూర్, శాలపల్లి, 19న మందాడిపల్లి, ఇందిరానగర్, 21, 22న పోతిరెడ్డిపేట, రాజాపల్లి, 25న కాట్రపల్లి, జూపాక, 26, 28న రాంపూర్, జూపాక, కనుకులగిద్దె, 29, 30న రంగాపూర్, కనుకులగిద్దె, నవంబర్ 12న బోర్నపల్లి, కందుగుల, 4, 5న దమ్మక్కపేట, పెద్దపాపయ్యపల్లి, 6,7న సిర్సపల్లి, చిన్నపాపయ్యపల్లి, 8,9న ఇప్పలనర్సింగాపూర్, ధర్మరాజుపల్లి, 11,12న హుజూరాబాద్‌టౌన్, 13,14న వెంకట్రావుపల్లె గ్రామాల్లో టీకాలు వేయనున్నామని, పాడిరైతులు అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.

చెక్కులు పంపిణీ

వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామంలో తొంటి లక్ష్మి, శ్రీరాం ప్రభాకర్‌కు సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆదివారం అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలకు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకొని ఎమ్మెల్సీని ఆశ్రయించగా చెక్కులు మంజూరు చేయించారు. కార్యక్రమంలో నాయకులు బండి అవినాశ్, కంబాల రమేశ్ ఉన్నారు.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన మార్కెట్ పాలకవర్గం



శారదను సన్మానిస్తున్న గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ పాలక వర్గం సభ్యులు

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో ఆదివారం గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొమ్మరవేని తిరుమల ఆధ్వర్యంలో పాలక వర్గం సభ్యులు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారదను కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సత్యంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి, డైరెక్టర్లు శంకర్‌గౌడ్, నారాయణ, కుమారస్వామి, బాబు, కనకయ్య, ఎల్లయ్య, వేణుగోపాల్‌రెడ్డి, రాజశేఖర్, లక్ష్మణ్, రాజేశం, మాజీ ఎంపీపీ హరీశ్, కాంగ్రెస్ నాయకులు రమేశ్, రత్నాకర్, స్వామి, మారుతి, సంతోష్‌రెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.

యువజన సంఘాల ప్రతినిధులు..



సన్మానిస్తున్న యువజన సంఘాల నాయకులు

రామడుగు: రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారదను ఆదివారం యువజన సంఘాల ప్రతినిధులు వెదిర గ్రామంలో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీతలు రేండ్ల కళింగశేఖర్, అలువాల విష్ణు, రాజన్నసిరిసిల్లా జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు అమిరిశెట్టి భూంరెడ్డి, ప్రతినిధులు కొలిపాక కమలాకర్, కొడిమ్యాల రాజేశం, ప్రవీణ్ పలువురు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

కరీంనగర్‌టౌన్: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని హిందూపూరికాలనీ (39వ డివిజన్)లో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదులో భాగంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశానుసారం హిందూపూర్‌కాలనీ నాయకులు ఊట్కూరి భార్గవి-రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలారెడ్డి హాజరయ్యారు.



హుజూరాబాద్: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, వార్డు కౌన్సిలర్ల పూజలు



జమ్మికుంట: మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, తహసీల్దార్ రమేశ్ పూజలు



మానకొండూర్‌లో రథోత్సవం

ఘనంగా దసరా వేడుకలు

దసరా వేడుకలను హుజూరాబాద్, మానకొండూర్, చొప్పదండి, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల ప్రజలు డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా జమ్మిచెట్టు వద్దకు వెళ్లి పూజలు చేశారు. అనంతరం జమ్మి ఆకులు తెంపి ఒకరికొకరు పంచుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలతోపాటు వాహన పూజలు నిర్వహించారు. విజయదశమి సందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్లలో ఆయుధ పూజ చేశారు. పలు గ్రామాల్లో నిర్వహించిన రావణ దహనం ఆకట్టుకుంది. చొప్పదండి పట్టణంలోని క్రీడా మైదానంలో, తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లో రాంలీలా నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



తిమ్మాపూర్: జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న శ్రీహోమ్స్ కాలనీవాసులు



చొప్పదండిలో రావణ ప్రతిమ దహనం



హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో జమ్మిచెట్టుకు పూజలు సీఐ తిర్మల్‌గౌడ్, పోలీస్ సిబ్బంది



జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవి, పోలీస్ సిబ్బంది



శంకరపట్నం: కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రవి



తిమ్మాపూర్: ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వివేక్



హుజూరాబాద్‌లో రావణ ప్రతిమ దహనం



శంకరపట్నం: కొత్తగట్టులో జమ్మిపూజకు వెళ్తున్న జీపీ సిబ్బంది



రామడుగు: వెలిచాల శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఆలయాభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రభాకర్‌రావు దంపతుల పూజ



మానకొండూర్: గట్టుదుద్దెనపల్లిలో వాహన పూజలు



తిమ్మాపూర్: అలుగునూర్‌లో దసరా వేడుకలు



ఇల్లందకుంట: సిరిసేడులో శమీపూజలో గ్రామస్తులు



రామడుగు: లక్ష్మీపూర్‌లో మహిళల కోలాటం



గంగాధరలో జమ్మిచెట్టుకు పూజలు



చొప్పదండి: బాణం వేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

హామీలు అమలయ్యేదాక వదిలిపెట్టం

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

వీణవంక: ఆరు గ్యారంటీల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, సీఎం రేవంత్‌రెడ్డి హామీల అమల్లో చేతులెత్తేశాడని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ధ్వజమెత్తారు. మండల కేంద్రంలో ఆదివారం మాట్లాడారు. బూటకపు మాటలతో అధికారలోకి వచ్చిన కాంగ్రెస్‌ను గ్యారంటీలు అమలు చేసేదాకా వదిలిపెట్టమని, ఖరీఫ్ సీజన్ ముగిసి యాసంగి సీజన్ ప్రారంభమైనా ఇప్పటివరకు రైతు భరోసా ఖాతాల్లో ఎందుకు జమ చేయలేదని సీఎంను ప్రశ్నించారు. కల్వల ప్రాజెక్టును మినీ ఎల్ఎండీగా మార్చాలని కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతిపాదనలు చేశామని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదని, దీంతో ప్రాజెక్టు కింద రైతులు సాగు, తాగునీటికి ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. కల్వలను మినీ ఎల్ఎండీగా మార్చేంతవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీల కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.



శంకరపట్నం: శోభాయాత్రలో దుర్గామాత మాలధారణ భక్తులు

దుర్గామాత శోభాయాత్ర



శంకరపట్నం: లింగాపూర్‌లో శోభాయాత్ర, కోలాటం

శంకరపట్నం: మండలంలోని లింగాపూర్ గ్రామంలో దుర్గామాత శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు మంగళహారతులతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా మహిళల కోలాటం ఆకట్టుకుంది. మాలధారణ భక్తులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణం, మండలంలో దుర్గాదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలందుకున్న దుర్గామాత నిమజ్జనం వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని దుర్గామాత మండపంలో తొమ్మిది రోజులు పూజలందుకున్న అమ్మవారి చీర, గాజులు, లడ్డు వేలం నిర్వహించారు. కాలనీకి చెందిన అనుదీప్ లడ్డూను రూ.10,116 దక్కించుకున్నాడు. అనంతరం దుర్గామాత ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.



జమ్మికుంట: దుర్గామాత లడ్డూ వేలం దక్కించుకున్న అనుదీప్‌తో మండప నిర్వహణ కమిటీ సభ్యులు

నియామకం



మోతె ఎల్లారెడ్డి

శంకరపట్నం: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్‌గా మాజీ వైస్ ఎంపీపీ మోతె ఎల్లారెడ్డిని నియమించినట్లు రాష్ట్రచైర్మన్ చీమ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన మోతె ఎల్లారెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఆయన చేసిన ఉద్యమ సేవలను గుర్తించి నియామకం చేసినట్లు పేర్కొన్నారు.

సన్మానం



అనిల్‌ను సన్మానిస్తున్న మహేశ్, తదితరులు

గన్నేరువరం: బేడ బుడగ జంగాల కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జిగా ఎన్నికైన టేకు అనిల్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారి ప్రతినిధి కొనగాల మహేశ్ గన్నేరువరంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. అలాగే కొనగాల మహేశ్‌ను మున్నూరుకాపు సంఘం నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి పురంశెట్టి బాలయ్య, బీఆర్ఎస్ యువజన విభాగం మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్, మాజీ ఉపసర్పంచ్ జంగిటి ప్రకాశ్, గాదె వెంకన్న, దానబోయిన రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

జమ్మికుంట: అకారణంగా దాడికి పాల్పడిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. ఇల్లందకుంటకు చెందిన కొత్తూరి సురేశ్ జమ్మికుంట ఫిజియోథెరపీ క్లినిక్‌లో పని చేస్తున్నాడు. వావిలాల గ్రామానికి చెందిన కలకోట శంకర్‌తో పాత గొడవలు ఉన్నాయి. పండక్కి శనివారం వావిలాల వెళ్లిన సురేశ్‌పై శంకర్, అతని కొడుకు కర్రతో దాడి చేశాడు. భాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. పట్టణానికి చెందిన నాగరాజు తన ద్విచక్ర వాహనంపై అంబేద్కర్ చౌరస్తా మలుపు తిరుగుతుండగా జమ్మికుంట వైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో నాగరాజుకు గాయాలయ్యాయి. 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించగా, వైద్యులు ప్రథమ చికిత్స చేసి వరంగల్‌కు రెఫర్ చేశారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుజూరాబాద్‌రూరల్: పట్టణ శివారులోని పెద్దపాపయ్యపల్లి క్రాసింగ్ వద్ద గల విశేష గార్డెన్‌లో విశ్వప్రగతి హైస్కూల్ 2010–11 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మాడ రాజిరెడ్డి, కరస్పాండెంట్ సంపత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు అండగా..

- 220 మందికి రూ.4.40 లక్షల స్కాలర్‌షిప్‌లు
- ట్యూరిటో, యుప్‌టీవీ సీఈవో ఉదయానందన్‌రెడ్డి ఉదారత



మాట్లాడుతున్న ఉదయానందన్‌రెడ్డి

వీణవంక: నిరుపేద విద్యార్థులకు ప్రతినెలా స్కాలర్‌షిప్‌లు అందిస్తూ అండగా నిలిస్తున్నారు వీణవంకకు చెందిన ట్యూరిటో, యుప్ టీవీ సీఈవో పాడి ఉదయానందన్‌రెడ్డి. మండల కేంద్రంలోని తన నివాసంలో 220మంది నిరుపేద విద్యార్థులకు రూ.4.40 లక్షల స్కాలర్‌షిప్‌లు అందించి ఉదారత చాటుకున్నాడు. నిరుపేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో తనవంతు సాయంగా అందిస్తున్నాడు. ఇప్పటికే వీణవంకలో విజన్ 2020పేరుతో ఉచిత కంప్యూటర్ శిక్షణ నెలకొల్పి ఎంతో మంది నిరుపేద విద్యార్థులు, మహిళలకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాడు. ఈ సందర్భంగా ఉదయనందన్‌రెడ్డి మాట్లాడుతూ.. చదువు ద్వారానే అన్నిరంగాల్లో రాణించవచ్చునని, మహిళా సాధికరత సాధనకు ఉద్యోగాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్నామని, ప్రతి విద్యార్థికి కంప్యూటర్ నాలెడ్జ్ అవసరమని, ఉన్నత శిఖిరాలకు ఎదగాలంటే క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలన్నారు. ఈసందర్భంగా ఉదయానందన్‌రెడ్డిని గ్రామస్తులు సన్మానించారు. అనంతరం దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్, తాళ్లపల్లి కుమారస్వామి, అమృత ప్రభాకర్, సమ్మిరెడ్డి, శ్రీధర్, ట్యూరిటో, యుప్‌టీవీ సిబ్బంది పాల్గొన్నారు.